ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞానప్రసాద్

విశాలాంధ్ర - బొబ్బిలి : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మోటార్ వాహన యజ మానులు ట్రాఫిక్ నిబంధనల పాటించి పోలీస్ శాఖ సిబ్బందికి సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళ వారం పట్టణం లో పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పలు సెంటర్లో ట్రాఫిక్ నిబంధ నలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనదారులు గుర్తించి వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ సీబుక్, హెల్మెట్ తదితర ధ్రువపత్రాలు వాహనదారుల వద్ద తప్పనిసరిగా ఉండాలని లేని కేసులు తప్పవని హెచ్చరించారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడప రాదని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష భారీ జర మన తప్పదని హెచ్చరించారు.

కల్లు గీత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి : కామేశ్వరరావు

విశాలాంధ్ర - గజపతినగరం (నియోజకవర్గం) బొండపల్లి : ఆంధ్రప్రదేశ్ కల్లుగీత (వృత్తి)పనివారుల సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గం తాటిపూడి లో యాత బంధువుల ఆత్మీయ కలయక ప్రేమ పూర్వక పలకరింపులతో అసాంతం కొనసాగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు, విశాలాంధ్ర పేపర్ బాధ్యులు కామ్రేడ్ పి.కామేశ్వర రావు, పి.ఆర్ డిపార్ట్మెంట్లో పదవి విరమణ చేసిన బుత్తల.అప్పారావు, విద్యాశాఖలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేసి పదవి విరమణ పొందిన కాకర సన్యాసిరావు, పోలీసు శాఖలో ఎస.ఐగా పనిచేసి రిటైర్డ్ అయిన ముడసల వేణుగోపాల స్వామి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.కామేశ్వరరావు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులైన యాత కులస్థులు అన్నీ రంగాల్లో వెనకబడి ఉన్నారని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, ప్రభుత్వాలు ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నాయని అన్నారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు సిపిఐ పార్టీ చేసిందని భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం ఏం చెయ్యటానికైనా సిద్ధం గా ఉన్నామని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు బుత్తల.అప్పారావు,కాకర.సన్యాసిరావు, ముడసల.వేణుగోపాల స్వామి లు మాట్లాడుతూ యాత కులస్థులు అభివృద్ధి చెందాలి అంటే మంచి విద్యను అభ్యశించి విద్యావంతులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎదగాలని అలాగే అత్యధిక జనాభా కలిగిన కల్లుగీత కార్మికులు రాజాకియంగా చైతన్య వంతులు అవ్వాలని తమ సహకారం ఎల్లప్పుడూ కులానికి ఈ సంఘానికి ఉంటుందని అన్నారు.అధ్యక్షులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ ఐక్యముగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. గౌరవ అధ్యక్షులు పురం.అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను మరియు జి.ఒలను అమలు చేసేవరకు ఈ సంఘం నిస్వా ర్థంగా పోరాటం చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కేంద్రంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సమావేశాలు ఏర్పాటుచేసుకొని జిల్లా నలుమూలల నుండి కులాన్ని సంగటితం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కొలుసు కోటరావు, యూత్ కన్వీనర్ పురం.ఫణీంద్ర కుమార్, టి.సి.ఎస్ అధ్యక్ష, కార్యదర్సులు నక్క సన్యాసిరావు, రీసు దేముడు, పీత.నరసింహులు, చుక్క అప్పారావు, బుత్తల సూరఅప్పన్న, గొంప రాంబాబు, చుక్కఅప్పారావు మరియు కుల సంఘీయులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత సూచించారు. విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో ఉన్న న్యాయమూర్తులు, బార్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు అందరితో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడే క్రిమినల్ కేసులను, మోటార్ ప్రమాద భీమా కేసులు, బ్యాంకు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనీ కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు, పర్మినెంట్ ఇంజక్షన్ దావాలు, ఎగ్జిక్యూషన్ పిటిషన్, ఎలక్ట్రిసిటీ కేసులు, ఎక్సజ్ కేసులు, ల్యాండ్ కేసులు, కుటుంబ తగాదాలు ,వాటర్ కేసులు, మున్సిపాలిటీ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు, ఇరు పార్టీల అనుమతితో రాజీ మార్గంలో శాశ్వత పరిష్కారం చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలిపారు.

ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో పలు జాతీయ ప్రాజెక్టులకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణపై తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి 130 (సిడి), జాతీయ రహదారి 516 (బి), రైల్వే ఆర్‌ఓబిలు, జి.సిగడాం-విజయనగరం మూడో రైల్వే లైన్, కొత్తవలస-విజయనగరం నాలుగో రైల్వేలైన్ తదితర ప్రాజెక్టులకు భూసేకరణపై సమీక్షించారు. భూసేకరణ ప్రకటన, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు. వీటన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ ప్రాజెక్టుకు నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించుకొని, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, ఆర్‌డిఓలు డి.కీర్తి, సత్యవాణి, రామ్మోహన్, ఈసెక్షన్ సూపరింటిండెంట్ తాడ్డి గోవింద, ఆయా శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జామి అగ్రహారం భూములకు పట్టాలు ఇప్పించండి

నారా లోకేష్‌కు మాజీ వైసీపీ అధ్యక్షుని వినతి

విశాలాంధ్ర - జామి : మండలంలోని జామి అగ్రహారం భూములకు పట్టాలను మంజూరు చేయాలని కోరుతూ మాజీ మండల వైసీపీ అధ్యక్షుడు కొత్తలి కన్నంనాయుడు, రైతుల పేరున రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి వినతి పత్రం పంపించారు. ప్రస్తుతం అగ్రహారం రైతులు పడుతున్న బాధలను లేఖలో వివరించారు. అలాగే గతంలో రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేసుకోగా అగ్రహారం భూములకు పట్టాలను మంజూరు చేయలేమని రెవెన్యూశాఖ స్పష్టం చేసింది. జామికి చెందిన 2016లోనే కన్నంనాయుడు సమాచార హక్కు చట్టం కింద ఆర్‌డివో కార్యాలయానికి పలు అంశాలపై ధరఖాస్తు చేసారు. దీనికి సంభందించి రెవెన్యూశాఖ నుంచి సమాధానం అందిందని కన్నంనాయుడు తెలిపారు. సమాధానంలోని వివరాలిలా వున్నాయి. జామి అగ్రహారం భూములు మొత్తం విస్తీర్ణం మొత్తం 2727.24 ఎకరాలు కాగా ఇప్పటి వరకు సర్వే జరిగిన విస్తీర్ణం 1694.73 ఎకరాలు. మిగిలిన 892.51 ఎకరాలు సర్వే జరగలేదు. అయితే 2007లో అతుకుబడి భూములుగా నమోదు చేసి 322 పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఆన్‌లైన్ చేసి నట్టబద్ధత కల్పించే అవకాశం లేకపోవడంతో మంజూరైన పట్టాలను రీవోక్ చేసి పెండింగ్‌లో పెట్టామని తెలిపారు. జామిఅగ్రహారం ఇనాం అయినందున పూర్తిగా సర్వే కానందున రైత్వారీ కింద మార్పు చెందలేదన్నారు. అలాగే ఆర్‌వోఆర్ చట్టం ప్రకారం కన్ఫార్మ్ ఆర్‌వోఆర్ డ్రాఫ్ట్ ఆర్‌వోఆర్, వన్‌బి రిజిస్టర్‌లను తయారు చేయలేదన్నారు. సదరు విషయాలను ధృవీకరిస్తూ ఆర్‌డివో కార్యాలయం నుంచి సమాధానం వచ్చింది. ఈవివరాలను లోకేష్‌కు పంపించినట్లుగా కన్నంనాయుడు తెలిపారు.

సొంత ఇంటికి దరఖాస్తులు స్వీకరణ గడువు పొడిగింపు

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు సొంతిల్లు నిర్మాణానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 క్రింద గ్రామీణ పేదలకు గృహ వసతి కల్పించేందుకు దరఖాస్తుల స్వీకరణ గడువును కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 14 వరకు పొడిగించిందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అర్హులైన వారు తమ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్ధిదారుల అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలైన లబ్ధిదారునికి పక్కా ఇల్లు ఉండరాదు, పూర్వం గృహనిర్మాణ పథకాలలో లబ్ధి పొందరాదు, నివాస స్థల ధ్రువపత్రం, హలో బిపిఎల్ రేషన్ కార్డు ప్రతులు, భార్య, భర్త ఇద్దరి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, భార్య, భర్త ఇరువురి ఎన్ పి సి ఐ లింక్ బ్యాంక్ ఖాతా జిరాక్స్ పత్రాలు, ఉపాధి హామీ జాబ్ కార్డు ప్రతులు, వార్షిక ఆదాయ ధ్రువపత్రం, మొబైల్ నెంబర్ వివరాలు తప్పనిసరిగా అందచేయాలని అర్హులైన వారు తమ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా గృహనిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

కాలం చెల్లిన వస్తువులను బహిరంగ వేలం వేయనున్న పోలీసుశాఖ : ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖ వినియోగించి, కాలం చెల్లిన వస్తువులను ఈ నెల 9న వేలం వేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. జిల్లా పోలీసుశాఖ వినియో గించి, కాలం చెల్లిన జనరేటర్లు, బ్యాటరీలు, ఎలక్ట్రికల్ వస్తువులు (ఫ్యాన్స్, టేబుల్ ఫ్యాన్స్ వగైరా), ఎలక్ట్రానిక్ వస్తువులు (రిఫ్రిజిరేటర్లు, వాటర్ డిస్పెన్సర్లు, డీప్ ఫ్రీజర్లు, ఏసిలు వగైరా), ఫర్నిచర్ వస్తువులు, ఐరన్ స్క్రాప్ మరియు మిగతా వస్తువులు 8 లాట్లుగా విభజించామన్నారు. ఈ వస్తువులను బహిరంగ వేలం నిర్వహించనున్నామని తెలిపారు.వేలం వేయనున్న వస్తువులను ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో భద్రపర్చామని, ఆసక్తి కలిగిన వేలందార్లు డిసెంబరు 3 నుండి 8 వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గం.ల వరకు పరిశీలించుకోవచ్చున న్నారు. వివరాల కొరకు విజయనగరం ఎఆర్ అడ్మిన్ ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు ఫోను నంబరు 9121109485 ను సంప్రదించవచ్చునని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన బిడ్డర్లు డిసెంబరు 9న ఉదయం 10గంటలకు జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణం వద్ద నిర్వహించే వేలంలో పాల్గొనాలన్నారు. ఆసక్తి కలిగిన బిడ్డర్లు అదే రోజున బిడ్ అమౌంట్ ను జి.ఎస్.టితో సహా ఆన్లైన్లో చెల్లించి, వస్తువులను 24గంటలలో తీసుకొని వెళ్లాలని తెలిపారు.

జేఎన్‌టీయూ జీవీలో ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూని వర్సిటీ గురజాడలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవంను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో యూని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వివి సుబ్బారావు, రిజిస్టర్ ప్రొఫెసర్ జిజయసుమ హాజరయ్యారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ రహిత క్యాంపస్ కార్యక్రమంను ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలను నివా రించేందుకు, శాశ్వత ప్రత్యామ్నాయాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాంపస్ లో సింగిల్-యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే దిశగా పలు చర్యలను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్య సమస్యలను ఎదుర్కోవడంలో యువ ఇంజనీర్ల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ర పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు. అధ్యాపకులు గాలి, నీటి కాలుష్యం, వ్యర్థ నిర్వహణ, పచ్చ టెక్నాలజీల ప్రాముఖ్యత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందడంతో పాటు, క్యాంపస్ ను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల తనిఖీ

విశాలాంధ్ర - విజయనగరం : అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన, అల్పాహారం స్వీకరిస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. ఆహారంలోని ప్రతీ అంశం శుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అధికా రులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంపై రాజీకి అవ కాశం లేదన్నారు.నాణ్యత లోపాలు బయటపడితే సంబంధిత క్యాంటీన్ నిర్వాహకులపై తక్షణ చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం స్వచ్ఛమైన మంచినీరు అందించాలని సూచించారు.

పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే బేబినాయన కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని లోచర్ల మరియు శివడవలస గ్రామాలలో తోటపల్లి కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అమరావతిలో కలిసి నియోజకవర్గ సమస్యల గురించి చర్చించిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రధానంగా, బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ఆవశ్యకతను గురించి వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. తెర్లాం మండలం లోచర్లలి గ్రామం మరియు బొబ్బిలి మండలం శివడవలస గ్రామాలలో తోటపల్లి కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను గురించి ఎన్నికల ప్రచారం సమయంలో రా..కదలిరా సభలో మరియు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభలో మాట ఇచ్చినట్లు గుర్తుచేస్తూ, వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి వీలైనంత తొందరగా వాటిని పూర్తి చేసేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు.

6వ తేదీలోగా 10వ తరగతి ఫీజు చెల్లించాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : ఈనెల 6వ తేదీలోగా 10వ తరగతి ఫీజు 125 రూపాయలు చెల్లించాలని మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు బుధవారం తెలిపారు. ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు 50 రూపాయలని, 10 తేదీ నుండి 12వ తేదీ వరకు 200 రూపాయలని, 13 ఏది నుండి 15వ తేదీ వరకు 500 రూపాయలు అపరాధ రుసుము విధించబడుతుందని తెలిపారు. ఈ నిబంధన అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా 125 రూపాయల కన్నా అదనంగా వసూలు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మికుల ఆకలి బాధలు మంత్రి కొండపల్లి పట్టించుకోవాలి

లోకసత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీసెట్టి

విశాలాంధ్ర - జామి : విజయనగరం జిల్లాలో కీలకమైన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ మూతపడి ఐదు సంవత్సరాలు పూర్త నేటికీ కార్మికుల, ఉద్యోగులకి పిఎఫ్, గ్రాట్యుటీ చెలించకపోవడం తీరని అన్యాయమని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మంగళవారం భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పనికిమాలిన నిర్వాకం వల్ల జిల్లా లోని చెరకు రైతులు,కార్మికులు, ఉద్యోగులు వీధిన పడిపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యాయం జరుగు తుందని అనుకుంటే కార్మికుల, ఉద్యోగుల, రైతు సమస్యలను కనీసం స్పందించలేదని మండి పడ్డారు, చాలా మంది కార్మికులు పిఎఫ్, గ్రాట్యుటీ అందుకోకుండానే ఆవేదన, ఆందోళన తో మరణించారని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ తో మాట్లాడి జిల్లా చెరకు రైతులకు, కార్మికులకు, తగిన న్యాయం చెయ్యాలని, యువగళం పాదయాత్ర లో ఫ్యాక్టరీని తెరిపిస్తామని లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు, కర్మాగారం లోని యంత్రాలు తుప్పుపట్టి ఎందుకూ పనికిరాని స్థితికి చేరుకుంటున్నాయని, ఉన్న యంత్రాలు అమ్మేసి కార్మికుల బకాయిలు తీర్చే అవకాశం ఉందని ప్రభుత్వం కనీసం పట్టించు కోకుండా ఉండటం బాధ కలుగుతుందని భీశెట్టి అన్నారు. ఈ సమా వేశంలో రౌతుకనకరాజు, ఉంగరాల శ్రీను, ఆధిబాబు, చలుమూరి వెంకటరావు, బంగారయ్య, మధు, సత్తిరాజు, నారాయణ రావు, దేముడు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడును ఆశ్రమంలో చేర్పించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : దృష్టి లోపంతో బాధ పడుతున్న వృద్ధుడైన అప్పన్న అనే వ్యక్తి రోడ్డుపై అగమ్య గోచరంగా తిరుగుతున్నాడనే విషయం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత దృష్టికి వచ్చింది. ఆమె ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ రంగంలోకి దిగి దృష్టిలోపం ఉన్న అప్పన్న ను స్వయంగా ప్రేమ సమాజం వృద్ధాశ్రమమునకు తీసుకొని వెళ్లి అక్కడ ఆ వ్యక్తిని ఆశ్రమంలో చేర్పించారు. ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడి వార బాగోగులను చూసుకోవాలని, ఏ విధమైన సహాయ సహకారాలు కావలసి వస్తే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించవలసిందిగా సూచించారు.

సమగ్ర వివరాలతో సమీక్షా సమావేశానికి హాజరుకావాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి
- కలెక్టరేట్‌లో ప్రిలిమినరీ భేటీ

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెల 4వ తేదీన జరగనున్న జిల్లా సమీక్షా సమావేశానికి అధికారులంతా సమగ్రమైన వివరాలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ తో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో ముందస్తుగా ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షకు అవసరమైన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా గత సమావేశానికి సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పై ప్రధానంగా చర్చించారు. తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సమీక్షా సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరంగా చర్చ జరిగే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా, అధికారులు ఆయా పథకాలకు సంబంధించిన డేటా, ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలు, మరియు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటి పారుదల, ప్రాజెక్టులు,గృహ నిర్మాణాల పురోగతి, పారిశుధ్యం, వైద్యారోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంపై దృష్టి సారించాలని చెప్పారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పంటల ప్రణాళిక, నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులు, ధాన్యం సేకరణ, విద్య, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యశ్రీ సేవలు అందించే తీరుపై పూర్తి వివరాలు సమర్పించాలనీ సూచించారు. జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ మాట్లాడుతూ, జిల్లా సమీక్షా సమావేశంలో నివేదికలు కేవలం సంఖ్యాపరంగా కాకుండా, పథకాల అమలులో క్షేత్రస్థాయి ప్రభావం ఎలా ఉందో తెలియజేయాలని సూచించారు. ఏ శాఖ అధికారి అయినా అడిగిన వెంటనే నివేదికను పారదర్శకంగా, వివరంగా సమర్పించేందుకు సిద్ధంగా ఉండాలని నొక్కి చెప్పారు. సమయాన్ని వృథా చేయకుండా, ప్రతి శాఖ కేటాయించిన లక్ష్యాల వారీగా నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపివో పి.బాలాజీ, జిల్లా స్థాయి అధికారులు, అన్ని ముఖ్య శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

అవంతి విద్యార్థులకు ఉద్యోగావకాశం



విశాలాంధ్ర - భోగాపురం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో కవులువాడ అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. బెంగళూరు కేంద్రంగా ఉన్న బహుళజాతి కంపెనీ ఏఐ మానవ వనరుల విభాగం బృందంఈ కార్యక్రమానికి హాజరైంది. కంప్యూటర్ సైన్స్ తుది సంవత్సరం చదువుతున్న 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యాగా, మొదటి దశలో 53 మంది, తుదిదశలో 10 మంది అర్హత సాధించారు. చివరి ఎంపికలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్. ఆంటోనీ ప్రీతం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్), పి. ఇంద్రావతి కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సైబర్ భద్రత) విద్యార్థులు ఎంపి కయ్యారు. వీరికి సంవత్సరానికి 2.5 లక్షల రూపాయల వేతన ప్యాకేజీ ప్రకటించారు. విద్యార్థులు ఎంపిక కావడం పట్ల అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ పర్యాటక శాఖ మంత్రి ముత్తంసెట్టి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కరరావు, విద్యాసంస్థల ప్రతినిధి ముత్తంసెట్టి మహేష్, అకాడమీ అధికారులు విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా అపరాల పంటలతో భూసారం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా అపరాల పంటలతో భూసారం పెరుగుతోందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ తిమాటిక్ లీడ్ ప్రకాష్, హేమసుందర్ తెలిపారు. మండలంలోని తలారి, వసి, పెదకండేపల్లి గ్రామాలలో రైతులతో వారు మంగళవారం మాట్లాడారు. అపరాలలో ప్రతి అయిదు అడుగులకు వరుస పద్ధతిలో గోంగూర, తెల్లజొన్న, సజ్జలు, రాగులు, బెండ, గోరుచిక్కుడు, బొబ్బర్లు ఆర్డీఎస్ విధానంలో వేయటం వల్ల కలుగు ఉపయోగాలు రైతులకు వివరించారు. ఈ విధానం ఆచరించటం వలన భూషారం పెరుగు తుందని. పంటకు కావలసిన సూక్ష్మ స్థూల పోషకాలు అందుతాయని పాడి పశువులకు పశు గ్రాసం అందించవచ్చునని రైతులకు తెలియ జేశారు. అదే విధంగా రైతులతో ఆర్డీఎస్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంటి కోటి, ఎఫ్ఎం టి కృష్ణ, రైతులు మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి : ఏఐసీసీ అబ్జర్వర్ రవీంద్రదాస్



విశాలాంధ్ర - బొబ్బిలి : కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సమావేశం, సంస్థాగత నిర్మాణ కార్య క్రమం సూర్య రెసిడెన్సిలో జిల్లా అధికార ప్రతినిధి ముప్వల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ ఆర్ రవీంద్ర దాస్ పాల్గొని మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాలో ఉన్న నాయకుల నుంచి కార్యకర్తల నుంచి మీరు ఎవరు పేరును ప్రతిపాదిస్తే వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించడం జరుగు తుందని మీలో ఎవరైనా సరే జిల్లా అధ్యక్షులు బాధ్యతలు చేపట్టాలని అనుకుంటే అప్లికేషన్స్ మేము ఇస్తాం అప్లికేషన్స్ నింపి మాకు అందజేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలంతా ఐక్యతతో కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్య క్రమానికి జిల్లా అధికార ప్రతినిధి ముప్వల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ జివిటి రావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు కొత్తగా ఎన్నుకోవడం జరుగుతుందని మీరు నచ్చిన వారిని ఎన్నుకోవచ్చు మీ అభిప్రాయాలను తెలియజేయాలని అన్నారు, ఏపీ సిసిఎస్‌టి సెల్ చైర్మన్ ఆర్ నవభారత్ బొడ్డు శ్రీనివాస్ ఎక్స్ ఏపీసిసి జనరల్ సెక్రెటరీ మరిపి విద్యాసాగర్ డిసిసి అధ్యక్షులు ఎస్ శ్రీనివాస రావు డిసిసి జనరల్ సెక్రెటరీ జి.బంగారు నాయుడు, బొబ్బిలి మండల అధ్యక్షులు అల్లు వెంకట రమణ, తెర్లా మండల అధ్యక్షులు గుడివాడ శ్రీనివాస్, రాంబద్రపురం మండల అధ్యక్షులు రాంబార్‌కి రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు ఏ.అప్పారావు, యువజన నాయకులు, మండపాక శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షురాలు రాధా పాల్గొన్నారు.

వరల్డ్ మెడిటేషన్ డే వేడుకలు



విశాలాంధ్ర - గరివిడి : గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం మధ్యా హ్నాం వరల్డ్ మెడిటేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.జె.బాల భాస్కరరావు అధ్యక్షత వహించగా, బ్రహ్మ కుమారి హేమ లత ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ నగరం బ్రహ్మకుమారీస్ మెయిన్ బ్రాంచ్ రాజయోగి బి.కె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ధ్యానం అంటే మనసును శుద్ధి చేసుకోవడం, ఆత్మ సాక్షా త్కారం పొందడం అని పేర్కొ న్నారు. ధ్యానం వలన జీవి తంలో శాంతి, సంతోషం, సమ తుల్యత పెరుగు తాయని, అలాగే ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతా యన్నారు. ప్రిన్సిపాల్ డా. జె. బాల భాస్కరరావు మాట్లా డుతూ ప్రతి విద్యార్థి మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం కోసం ధ్యానం అవసరమని సూచించారు.

పత్రికా ప్రకటన

ఇందుములముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ గొర్లె అశిరయ్య, SGT, MPPS కూనేరు, మెంటాడ మండలం వారు తేది: **13.06.2024** నుండి నేటి వరకు అనధికారికంగా గైరు హాజరు అయితిరి, ఇప్పటికి మూడు మార్లు నోటీసు జారి చేసినప్పటికీ సంబందిత ఉపాధ్యాయునికి నుండి ఎటువంటి వివరణ లేదని మరియు వారి స్వగ్రామం కు వెళ్లి భార్య శ్రీమతి జి. సంతోషి కుమారి మండల ఆమె తల్లి తెలియజేసితిమి అని సంబందిత MEO వారు నివేదిక తెలియజేసారు, ప్రభుత్వ నిబంధన ల ప్రకారం Director of School Education వారు Memo Rc No ESE02-30024/1/2020-A&I-CSE, Dated: **16.09.2020**లో ఇచ్చిన సూచనలు ప్రకారం అనధికారికంగా గైరు హాజరు అయిన ఉపాధ్యాయునికి నోటీసులు జారి చేసినప్పటికీ ఎటువంటి వివరణ లేనప్పుడు GO MS No 127 Genl Admn (Service-C) డిపార్ట్మెంట్, **తేదీ:15.09.2017** ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసి యున్నది, కావున శ్రీ గొర్లె అశిరయ్య, SGT , MPPS కునేరు మెంటాడ మండలం వారు ఒక సంవత్సరం గ్రామం లో లేరని ఫోన్ కి కూడా అందుబాటు లో లేరని నివేదిక లో తెలియజేసియున్నారు, కావున సంబందిత ఉపాధ్యాయుని ఈ ప్రకటన చుసిన వెంటనే MPPS కునేరు మెంటాడ (మం) కు వచ్చి జాయిన్ అవ్వవలెను అని లేని పక్షంలో మీ పై GO MS No 127 ప్రకారం క్రమ శిక్షణా చర్యలో భాగంగా శ్రీ గొర్లె అశిరయ్య, SGT వారిని విధుల నుండి పూర్తిగా తొలగించబడును (REMOVE FROM SERVICE) అని జిల్లా విద్యాశాఖాధికారి విజయనగరం వారు ఈ ప్రకటనలో తెలియజేసియున్నారు.

యు.మాణిక్యంనాయుడు, జిల్లా విద్యాశాఖాదికారి
విజయనగరం

రబ్బీ పోటీలకు సాయి గౌతమి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- గజపతినగరం: మండలంలోని మధుపాడ వద్దగల సాయి గౌతమి పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రబ్బి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 బాలురు విభాగంలో సాయికుమార్, బాలికల భాగంలో కావ్య, జాహ్నవి, శ్రీ విద్యలు నెల్లూరు జిల్లా పాదలకూరులో జరిగిన పోటీల్లో పాల్గొని అర్హత సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ నాయుడు, వ్యాయామ టీచర్ తేజ మరియు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఉత్సాహంగా ప్రారంభమైన పారా జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం స్థానిక విజ్జీ స్టేడియంలో దివ్యాంగ క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త ఏ. రామారావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ లతో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, వైకల్యాన్ని జయించే శక్తి క్రీడలకు ఉందని అన్నారు. ప్రభుత్వాలు కూడా పారా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా క్రీడల్లో రాణించాలని అన్నారు. రన్నింగ్, షాట్ పుట్, డిస్కస్, జావలిన్ లాంగ్ జంప్, హై జంప్ క్రీడలనుజూనియర్, సబ్ జూనియర్ విభాగాలకు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 150 మంది వరకు దివ్యాంగ క్రీడాకారులు హాజరయ్యారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమలో సమగ్ర శిక్ష జిల్లా కో ఆర్డినేటర్ ఎస్. సూర్యారావు, సహాయక కో -ఆర్డినేటర్ ఎం. భారతి, పి. డి. లు, కోచ్ లు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించిన ఐసీడీఎస్ పి.ఓ యమ్. రాజేశ్వరి

విశాలాంధ్ర-మెంటాడ: మండలం జి.టి.పేట గ్రామంలోని అంగన్వాడీ 1,2 సెంటర్ లను గజపతినగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి యమ్. రాజేశ్వరి మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. సెంటర్‌లో ముగ్గురు పిల్లలు నమోదు కాగా, సందర్శన సమయంలో ఇద్దరు మాత్రమే హాజరయ్యారని గమనించిన పి.ఓ పిల్లలను సెంటర్‌కు రప్పించడం అంగన్వాడి కార్యకర్తల బాధ్యత. సెంటర్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ న విధి గా హాజరు కావాలని అంగన్వాడీ టీచర్‌ను ఆమె ఆదేశించారు.అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అందించవలసిన పోషకాహారం వివరాలు ఉండే మెను చార్ట్ సెంటర్‌లో లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మెను చార్ట్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సెంటర్ ద్వారా లభించే పౌష్టికాహారం విధి గా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల హాజరు పెరగడానికి గ్రామంలో ఇంటివద్దకు వెళ్లి ప్రోత్సహించాలని సూచించారు. తన తదుపరి పరిశీలనలో సెంటర్‌లో అన్ని రికార్డులు, మెనూ చార్ట్, పౌష్టికాహార పంపిణీ వంటి అంశాలు పూర్తి స్థాయిలో సక్రమంగా ఉండాలని పి.ఓ రాజేశ్వరి స్పష్టం చేశారు.

ఘనంగా యేసు ప్రేమాలయం వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్ : పట్టణంలోని అంబటిసత్రం జంక్షన్ వద్ద గల యేసు ప్రేమాలయం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. కాకినాడకు చెందిన రెవరెండ్ నోవాహు వల్లూరి క్రిస్మస్ సందేశం అందించారు. ఏసుక్రీస్తు ఆశ్చర్యకరుడని, ఆలోచనకర్తయని, అందుకే ఆయన మానవుల కొరకు తన ప్రాణము పెట్టి తిరిగి పునరుద్ధానుడయ్యాడని తెలిపారు. ముఖ్య అతిథి ప్రేమ్ భరత్ మాట్లాడుతూ ప్రేమ కలిగి ఇతరులను ప్రేమించాలని, సాటి వారికి సహాయము చేయాలని తెలిపారు. డాక్టర్ జెర్మియా మాట్లాడుతూ ఒకరిని ఒకరు సహృదయంతో ప్రేమిస్తూ ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడమే క్రిస్మస్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. జోసెఫ్ బృందం పిల్లలు క్రీస్తు పాటలకు నృత్యం చేయగా, యూత్ ఫర్ జీసస్ బృందం సభ్యులు పాటలు పాడేరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, అలజంగా విక్టర్ బాబు, సిస్టర్ సువర్ణ, చౌదరి లతోపాటు క్రీస్తుజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

15న ఎపిఎన్జీ జి ఓ తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర- తెర్లాం: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం, తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు 15న జరగానున్నాయని ఎన్నికల అధికారి జి.సూర్యనారాయణ బొబ్బిలి తాలూకా యూనిట్ అధ్యక్షులు తెలిపారు. సహాయ ఎన్నికల అధికారి గా.భి.రామారావు బొబ్బిలి తాలూకా యూనిట్ కార్యదర్శి ఈ ఎన్నికలు కు పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు భి.బలరాము వ్యవహరిస్తారు. ఈ యూనిట్ లో 15 పోస్టులకు ప్రెసిడెంట్ , సెక్రటరీ, కోశాధికారి , అసోసియేషన్ ప్రెసిడెంట్ , మహిళా జాయింట్ సెక్రటరీ తో కలిపి మొత్తం 15 పోస్టులకు గాను 08-12-2025 న మధ్యాహ్నం 2.00 గంటలు నుండి వరకు నామినేషన్ స్వీకరిస్తామని తెలిపారు. ఈ ఎన్నికలు ప్రక్రియ వాసవి కళ్యాణ మండపం నందు జరుగును . తెర్లాం మరియు బాడంగి మండలం లో గల గెజిటెడ్ , నాన్ గెజిటెడ్ మెంబర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామని జి.సూర్యనారాయణ తెలిపారు.

ఈనెల 5న కలెక్టరేట్ వద్ద వీఆర్ఏల సమస్యలపై ధర్నా

ధర్నాలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి

విశాలాంధ్ర -వేపాడ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18నెలలు గడిచినా వీఆర్ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించ లేదని కావునా ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టబోయే ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని ఆ ధర్నాలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని మంగళవారం తహసిల్దార్ జే.రాములమ్మకు మండల వీఆర్ఏలు వినతి పత్రం అందించారు.తక్షణమే వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏలకు గత 7 సంవత్సరాలుగా ఒక రూపాయి కూడా జీతం పెరగలేదని,రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ మా సమస్యలు పట్టించుకోని నాధుడే కరువయ్యారని విఆర్ఏలు ఆందోళన చెందుతున్నారు.అలాగే తక్షణమే విఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని,అర్హులైన వి.ఆర్.ఏ లకు ప్రమోషన్ ఇవ్వాలని,ఏళ్ల తరబడిగా నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను, వీఆర్ఏలుగా నియమించాలని, అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ 20శాతం నుండి 70శాతం పెంచాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వీఆర్ఏలకు వర్తింపచేయాలని, అక్రమ డ్యూటీలు రద్దుచేసి విఆర్ఓలకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఆ వినతిలో కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకుడు గట్టు వెంకన్న,మండల వీఆర్ఏలు గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ముగిసిన 24 వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ శిక్షణ

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ వద్దఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కళాశాలలో 24 వ బ్యాచ్ అభ్యర్థులకు హెవీ డ్రైవింగ్ పూర్తి చేసుకున్నారు. ఈ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. భవిష్యత్తులో మంచి డ్రైవర్స్ గా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.డ్రైవర్లకు డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వరలక్ష్మి డిపో మేనేజర్ జే.శ్రీనివాసరావు డ్రైవింగ్ ట్రైనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం ఏ.పి.ఎన్.జి.ఓ ఎన్నికలు

విశాలాంధ్ర -భోగాపురం: ఏ.పి.ఎన్.జి.ఓ భోగాపురం తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రియ ఈ నెల 6న భోగాపురం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని వెలుగు కార్యాలయంలో ప్రారంభం కానుందని ఎన్నికల అధికారిగా నియమితులైన చీపురుపల్లి తాలూకా అధ్యక్షులు ఎల్. అప్పలనాయుడు తెలిపారు. సహాయ ఎన్నికల అధికారిగా తెర్లం యూనిట్ కార్యదర్శి అప్పలస్వామి వ్యవహరించనున్నారని చెప్పారు.భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో పనిచేస్తూ ఏ.పి.ఎన్.జి.ఓ సభ్యత్వం పొందిన ఉద్యోగులు,గజిటెడ్ అధికారులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వెల్లడించారు.ఉదయం 10 గంటల నుండి నామినేషన్ల స్వీకరణతో పాటు పరిశీలన జరగనుందని తెలిపారు. ఒక వేళ బహుళ నామినేషన్లు దాఖలయి పోటీ నెలకొంటే, ఈ నెల 13న ఎన్నికలు నిర్వహించనున్నట్లు అప్పలనాయుడు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా జిల్లా ఎన్.జి.ఓ ప్రతినిధి ఆదిలక్ష్మి బాధ్యతలు నిర్వర్తించనున్నారని పేర్కొన్నారు.

ఎన్నికలను జయప్రదం చేయండి

ఎన్నికల అధికారి ఎస్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర -బొబ్బిలి: ఎ.పి.ఎన్.జి.జి.ఒ.తాలూక యూనిట్ బొబ్బిలి ఎన్నికలు తేది 19-12-2025 న జరగనున్నాయి ఈ ఎన్నికలకు సంబంధించి ఎస్.నాగేశ్వర రావు ఎ.పి.ఎన్.జి.జి.ఒ. తెర్లాం తాలూక యూనిట్ అధ్యక్షులు వారిని ఎన్నికల అధికారిగా మరియు సహాయ ఎన్నికల అధికారిగా బి.పద్మలత ఎ.పి.ఎన్.జి.జి.ఒ. సాలూరు తాలూక యూనిట్ కార్యదర్శి వారిని మరియు ఎలక్షన్ పరిశీలకులు గా యమ్.పైడన్న ఎ.పి.ఎన్.జి.జి.ఒ. గజపతినగరం తాలూక యూనిట్ అధ్యక్షులు వారిని ఎ.పి.ఎన్.జి.జి.ఒ. జిల్లా సంఘం వారు నియమించారు. ఈ ఎన్నికలకు సంబందించి మొత్తం 15 పదవులు గాను ప్రెసిడెంట్ -1, సెక్రటరీ-1, కోశాధికారి-1, అసోసియేట్ ప్రెసిడెంట్ -1, ఆర్గనైజింగ్ సెక్రటరీ -1, వైస్ ప్రెసిడెంట్ లు-4, జాయింట్ సెక్రెటరీ లు -4, వుమన్ వైస్ ప్రెసిడెంట్ -1, మరియు వుమన్ జాయింట్ సెక్రెటరీ -1 మొత్తం 15 పోస్టులు కు సంబందించి తేది. 12-12-2025 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నామినేషన్ కార్యక్రమము జరుగుతుందని ఎ.పి.ఎన్.జి.జి.ఒ. తాలూక యూనిట్ బొబ్బిలి పరిధి లో గల బొబ్బిలి అర్బన్ మరియు రూరల్ మరియు రామబద్రపురం మండలములలో గల గజిటెడ్ మరియు నాన్ గజిటెడ్ ఉద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమమునకు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్నికల అధికారి నర్సుపల్లినర్సుపల్లి నాగేశ్వరరావు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-లక్కవరపుకోట:ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం మండలంలోని గనివాడ గ్రామంలో మంగళవారం ఎఫ్ ఎం టి ఈశ్వర రావు సొంత పొలంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆర్ టి యల్ ప్రకాష్, ఆర్టీవో హేమ సుందర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం 9 సార్వత్రిక సూత్రాలు గురించి ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ ఏ విధంగా క్యాడర్ వేసుకొని అధిక ఆదాయం పొంది రైతులుకి ఆదర్శవంతంగా నిలవాలి అనే అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏటీఎం మోడల్ వేయడం, ఆకుకూరలు పప్పు చారుచు పంటలు కాయగూర పంటలు తీగజాతి, జంపజాతి పంటలు అంతల వారీగా దశలవారీగా వేడిగా జరిగిందని తెలిపారు. ఏటీఎం మోడల్ వలన రైతుకు నెలకు కనీసం 10 నుండి 15 వేల రూపాయల ఆదాయం పొందాలని ఉద్దేశంతో వేయడం జరుగుతుందని తెలిపారు. ఇబ్బంది అందరూ కూడా ఎటువంటి మోడల్ వేసుకొని గ్రామంలో ఉన్న రైతులకు ఆదర్శ వంతంగా నిలవాలని దీని ఉద్దేశం అని ఆర్టిఎల్ ప్రకాష్ తెలిపారు. భవిష్యత్తు ప్రణాళిక పైన సిబ్బందితో చర్చించడం నామిటిలో ఆర్డీఎస్ వేయించడం జరిగిందని మాస్టర్ ట్రైలర్ ఈశ్వరరావు ఇతర ప్రకృతి వ్యవసాయ రీఛార్జిబుల్ మాస్టర్ ట్రైలర్ విశ్వేశ్వరరావు ఇతర ప్రకృతి వ్యవసాయ పంట సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

వాగులో ఉన్న చెత్త మట్టి తొలగింపు

విశాలాంధ్ర -మెరకముడిదాం:మండలంలో కొండ లావేరు పంచాయతీ మధుర గ్రామం బాడాం లో స్కూల్ కి అనుకొని ఉన్న వాగులో చెత్త, మట్టితో మురుగునీరు ను పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులతో మంగళవారం నాడు తొలగించారు. ఈ పారిశుద్ధ్య పనులు పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో జరిగాయి. సోమవారం విశాలాంధ్ర దినపత్రికలో ఇలా అయితే వ్యాధులు రావా? అనే కథనం ప్రచురితమైన వైనం తెలిసిందే. ఆ మేరకు స్పందించిన పంచాయితీ సిబ్బంది శరవేగంగా వాగులో ఉన్న చెత్తను మట్టిను మురుగునీరును వాగు ద్వారా వెళ్లే విధంగా మట్టిని తీయడం జరిగింది. అనంతరం దోమలు వలనవ్యాధులు రాకుండా బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిరోజు ప్రజా దర్బార్ నిర్వహణ

విశాలాంధ్ర -గజపతినగరం:గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రతిరోజు ప్రజాదర్బార్ను నిర్వహిస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి మంగళవారం తెలిపారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ ప్రజా దర్బార్ నిర్వహించి వచ్చిన వినతలను సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. ఈ ప్రజా దర్బార్ ప్రతిరోజు ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు జరుగును అని మండల ప్రజలు తమ సమస్యలు తెలియచేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, పార్టీ నాయకులు లెంక చిన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో కొత్త కర్ర గ్రామంలో సర్పంచ్ బూర్లె పార్వతమ్మ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ బూర్లె సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. చుట్టుపక్కల పరిసర గ్రామాల నుండి ఈ ఆధార్ క్యాంపెయిన్ కి అనూహ్య రీతిలో ఎక్కువ మంది రావడం పట్ల సురేష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ లో విద్యార్థులకు, పింఛనుదారులకు ఆధార్ లో తప్పులు సవరించడం జరిగింది. గతంలోఈ ఆధార్ క్యాంపైన్లను ఈ గ్రామంలో నిర్వహించడం జరిగింది. దీంతో మండలంలో మిగతా గ్రామాల్లో కూడా ఇటువంటి ఆధార్ క్యాంపెయిన్ లు నిర్వహించి, ప్రజలు ఇంటి ముందుకు సేవలందించవలసిందిగా పలువురు కోరుతున్నారు.

గజపతినగరం తాలూకా యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర- గజపతినగరం: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గజిటెడ్ అధికారుల సంఘం గజపతినగరం తాలూకా యూనిట్ ఎన్నికలు ఈనెల 12వ తేదీన జరగనున్నాయని ఎన్నికల అధికారి జె. విక్టర్ జిల్లా ఉపాధ్యక్షులు ఒక పత్రిక ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. సహాయ ఎన్నికల అధికారిగా ఏ. ప్రవీణ్ కుమార్ సాలూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు ఈ ఎన్నికలకు పరిశీలకులుగా ఎం శ్రీనివాసరావు విజయనగరం పట్టణ కోశాధికారి వ్యవహరిస్తారు. ఈ యూనిట్లో 15 పోస్టులకు ప్రెసిడెంట్, సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీ, మహిళా వైస్ ప్రెసిడెంట్, మహిళ జాయింట్ సెక్రెటరీ తో కలిపి మొత్తం 15 పోస్టులకు గాను ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నామినేషన్ సేకరిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ గజపతినగరం ఏపీ ఎన్జీవో హెూం నందు జరుగునని కావున గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల్లో గల గజిటెడ్, నాన్ గెజిటెడ్ మెంబర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మహిళా పోలీస్ మానవీయ సేవకు గ్రామం సలాం

ఆసుపత్రి బెడ్‌పైనే పింఛన్ అందజేత

విశాలాంధ్ర-వేపాడ: పేద ప్రజల పట్ల మానవీయతతో వ్యవహరించడం అంటే ఏమిటో మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన మహిళా పోలీస్ వెంకటలక్ష్మి అందించిన సేవ మరోసారి చాటిచెప్పింది.అనారోగ్యంతో,విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స,పొందుతున్న అరిగి వెంకటరమణకు పింఛన్ అందించేందుకు ఆమె స్వయంగా ఆసుపత్రికే చేరుకోవడం స్థానికులు అభినందిస్తున్నారు.గ్రామంలో పింఛన్ పంపిణీ జరుగుతున్న వేళ వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయిన వెంకటరమణకు ప్రభుత్వ సహాయం ఆగిపోకుండా ఉండాలనే దృక్పథంతో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,గ్రామ సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి ప్రత్యేకంగా సూచనలు చేయగా,మహిళా పోలీస్ వెంకటలక్ష్మి వెంటనే స్పందించి కేజీహెచ్‌కి చేరుకొని పింఛన్‌నుఅందజేశారు.ఆసుపత్రి గదిలోనే మానవీయత పరిమళించగా,ఈ సేవా భావం గ్రామ ప్రజల్లో హర్షం నింపింది. ప్రభుత్వ పథకాలు ఎవరూ కోల్పోకూడదు అన్న నిబద్ధతతో చేపట్టిన ఈ చర్య ఇప్పుడు గ్రామంలో ఆదర్శంగా నిలిచింది.పాటూరు గ్రామంలో అధికారుల సమన్వయం, మహిళా పోలీస్ చూపిన హృదయపూర్వక సేవ ప్రజాసేవకు నిదర్శనమై ప్రశంసల వెల్లువను అందుకుంటోంది.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర -విజయనగరంఫోర్ట్ :37వ డివిజన్‌లోని బీసీ కాలనీ మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్బీఐ ట్రైనింగ్ సెంటర్ వృత్తి విద్యా కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన శ్రేయోభిలాషిణులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయనగరం జిల్లా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు ఆత్మనిర్భంధంగా నిలిచేందుకు వృత్తి విద్య ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం మహిళా శక్తీకరణకు చేపడుతున్న కార్యక్రమాల్లో ఇది కీలక భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమానికి 37వ డివిజన్ వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పట్టణ మండల అధ్యక్షులు గంటా రవి, గంటా పోలినాయుడు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కోదండరాం, పాసి అప్పలనాయుడు పూర్తిస్థాయిలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం

విశాలాంధ్ర -విజయనగరంఫోర్ట్ :విజయనగరంపట్టణపార్టీ అధ్యక్షునిగా అవకాశంకల్పించినందుకు కృతజ్ఞతగా, నూతన పట్టణ పార్టీ అధ్యక్షుడు గంటా రవి ఆధ్వర్యంలో సుజాత కన్వెన్షన్ నుండి నారాయణపురం వెళ్లే మార్గంలోని మారెమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరై కార్యక్రమాన్ని మరింత ఆలంకరించారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విందు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య అభినందనలతో కొనసాగింది.

రోడ్లపై పశువుల సంచారంపై కఠిన చర్యలు

విశాలాంధ్ర -రాజాం: రాజాం పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల సమస్యను అరికట్టేందుకు మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో మంగళవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ పాల్గొన్నారు.సామాన్య ప్రజలు తరచుగా రోడ్లపై సంచరించే పశువుల కారణంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఇకపై పశువులను రోడ్లపైకి వదులుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.పశువులను రోడ్లపైకి రానీయకుండా చర్యలు తీసుకునేందుకు యజమానులకు మూడు రోజులు గడువు ఇచ్చారు. నిర్ణీత గడువులోపల పశువులను నియంత్రించని పక్షంలో వాటిని సింహాచలం దేవస్థానం గోశాలకు తరలించడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.అధికారుల హెచ్చరికలతో పశువుల యజమానులు అప్రమత్తం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా చెత్త సేకరణపై సమీక్ష

విశాలాంధ్ర -రాజాం: రాజాం మండలం గడిముడిదాం గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని డి వ్యాట ఎంపి డి ఓ. వావిలవల్లి శ్రీనివాసరావమంగళవారంప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలోని వివిధ వీధులను సందర్శించి చెత్త సేకరణ విధానం, ప్రజల స్పందనను ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాసరావు, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. చెత్త సేకరణ సిబ్బంది ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు.గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ ముందుకొచ్చి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శన

ఎంఈఓ పి బాల భాస్కరరావు

విశాలాంధ్ర -వేపాడ:మండలంలోని బక్కు నాయుడు పేటలో గల అంబేద్కర్ గురుకులబాలికలఆశ్రమ పాఠశాలనుమండల విద్యాశాఖాధికారి పి. బాల భాస్కరరావు మంగళవారంసందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాలు,తరగతి గదుల వాతావరణం,టాయిలెట్స్ నిర్వహణను సమీక్షించారు. విద్యార్థుల హాజరు, బోధనా విధానం,పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించిన ఎంఈఓ, పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ వివరాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు.శతశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞతో పనిచేయాలని, ప్రతి విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.అదే విధంగా ఎంఈఓ ఎంపీపీఎస్ బక్కునాయుడుపేట ప్రాథమిక పాఠశాలను కూడా సందర్శించి అక్కడి తరగతి గదులు, విద్యార్థుల విద్యానాణ్యత, శానిటేషన్ పరిస్థితులను పరిశీలించారు.పాఠశాల ఉపాధ్యాయులకు బోధనా విధానంలో మెరుగులు దిద్దాలని సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

ఎంపీడీఓ సి.హెచ్. సూర్యనారాయణ స్పష్టం

విశాలాంధ్ర -వేపాడ:గ్రామ సచివాలయ సిబ్బంది విధులను నిర్వర్తించే సమయంలో సమయపాలన తప్పనిసరి అని, దీనిలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకోవడం అనివార్యం అవుతుందని ఎంపీడీఓ సి.హెచ్. సూర్యనారాయణ హెచ్చరించారు.మంగళవారం ఆయన మండలంలోని ఎన్‌కేఆర్ పురం, నల్లబిల్లి గ్రామ సచివాలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఎంపీడీఓ,ప్రజా సేవల్లో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి,సమయపాలన అత్యంత కీలకమని గుర్తుచేశారు. సర్వేలు, ప్రజా సేవలకు సంబంధించిన పనులను నిర్దిష్ట గడువులలో పూర్తి చేయాలని ఆదేశించారు.తదుపరి ఆయన చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరుగా సేకరించి వర్మీకంపోస్ట్ తయారీ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి టి.కన్నం నాయుడికి సూచనలు ఇచ్చారు. అలాగే నల్లబిల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను,పరిశీలించి,కార్మికులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయం అందించేందుకు సంబంధిత అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.నాని బాబు,ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్‌లకు తహసిల్దార్ కార్యాలయం సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర -తెర్లాం: జిల్లా కలెక్టర్ వారి అదేశముల మేరకు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం లో మండలం లోని అందరు డిజిటల్ అసిస్టెంట్ లకు తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీఓ ఆర్. రాంబాబు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో తహసీల్దార్ పలు సూచనలు ఇవ్వడం జరిగినది. 1.సచివాలయంనకు వచ్చిన దరఖాస్తు దారులతో మర్యాద గా వ్యవహరించాలి, 2.ఆన్లైన్ నందు దరఖాస్తు చేయు సమయం నందు నిర్దేశిత అన్ని డాక్యుమెంట్ లు ఉన్నయెడల మాత్రమే వాటిని అప్లై చేయాలి, 3. ధరఖాస్తుకు ముందే ఇతర శాఖల కార్యదర్సులు (వి ఆర్వో/వి ఎస్ /పీఎస్) అనుమతి తీసుకుని రమ్మని తెలుపరాదు 4. నిర్ణీత రుసుము కంటే అధికముగా రుసుము వసూలు చేయరాదు, 5. సచివాలయ సర్వీసులు పెండింగ్ ఉన్నవి, ఎప్పటికప్పుడు సంబంధిత కార్యదర్సులు తెలుపవలెను, 6. అన్ని రికార్డులు ఖచితం గా మెంటైన్ చేయాలి అని సూచనలు చేయడం జరిగింది అని తహసీల్దార్ హెమంత్ కుమార్ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం:మండల కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాలను పంచాయతీ అధికారులు తక్షణమే చెల్లించాలని సిఐటియు నాయకులు బలస శీను డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద జీతాలు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న అన్నిబకాయిలు ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలియజేశారు . అనంతరం శ్రీను మాట్లాడారు. పాల్గొన్న చెత్తాచెదారి మెతుకుని జీవనం సాగిస్తున్న పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా పంచాయతీ అధికారులు జీతాలు ఇవ్వకపోవడం ఏమిటి అని అధికారులును ప్రశ్నించారు. అలాగే 15 జీతం ఇవ్వాలని కోరారు. అలాగే గ్లజులు, లేకపోవడం వలన చెత్తాచెదార మెత్తినప్పుడు అనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే పారిశుధ్య కార్మికుల జీతాలు విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని ,శ్యామల తదితరులు పాల్గొన్నారు

జాతీయ స్థాయి సాఫ్ట్ బాలు పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - రామభద్రపురం : ఆరికతోట జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన కోరాడ నిఖిల్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాలు పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు బొత్స రత్న కిషోర్ మంగళవారము తెలిపారు. నిఖిల్ ఇటీవల పులివెందులలో జరిగిన అండర్ 14 విభాగంలో సాఫ్ట్ బాల్ పోటీల్లో చత్త చాట డ నీ.అన్నారు. నిఖిల్ వచ్చే నెల జనవరిలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. నిఖిల్ జాతి య స్థాయిలో కూడా చత్త చాటి స్కూలుకు మంచి పేరు తీసుకుని రావాలని ప్రధాన ఉపాధ్యాయురాలు కృష్ణవేణి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

యాదవ కులవృత్తిదారులపై తీవ్ర అన్యాయం

ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వృత్తిదారులు

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రంలో యాదవ కులవృత్తిదారులు ఎన్నో దశాబ్దాలుగా మూగజీవాల పెంపకం వృత్తిని దైవంగా భావించి కొనసాగిస్తున్నా, ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నేటి పరిస్థితుల్లో వారి జీవనాధారం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుందని వృత్తిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ వృత్తికి న్యాయం చేయాలనే ఆలోచన ఎక్కడా కనిపించకపోవడంతో యాదవుల సంప్రదాయ వృత్తి 'గాలిలో దీపంలా' మారిపోతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో బీసీ కార్పొరేషన్లు, గొర్రెల మేకల పెంపకం సొసైటీలు, బ్యాంకుల ద్వారా లింకేజీలు, సబ్సిడీ రుణాలు అందుబాటులో ఉండటంతో యాదవులకు కొంత ఆర్థిక భరోసా ఉండేదని వృత్తిదారులు గుర్తుచేసుకున్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాదవ కార్పొరేషన్ పేరుకే మిగిలిపోయి, నిజమైన ప్రయోజనాలు మాత్రం వృత్తిదారులకు అందడం లేదని బాధపడ్డారు. పశుసంవర్ధక శాఖ కూడా వృత్తిదారులకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు.ఎండలోనైనా, వానలోనైనా మూగజీవాల కోసం నిద్రలేని, ఆహారం మానేసే పరిస్థితుల్లో పనిచేసే తమలాంటి వృత్తిదారులకు ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యం చాలా బాధాకరమని తెలిపారు. కుక్కల దాడులు, అటవీ జంతువుల దాడులు, తుఫానులు, ఈదురుగాలులు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో గొర్రెలు, మేకలు చనిపోయినా ప్రభుత్వం సహాయం చేస్తామని చెప్పడం తప్ప, ఇప్పటివరకు నిజంగా ఎంతమందిని ఆదుకున్నారో వెలిబుచ్చాలని యాదవ కులవృత్తిదారులు ప్రశ్నిస్తున్నారు.జిల్లాలో ఉన్న గొర్రెల మేకల పెంపకం సంఘాలు, సొసైటీలు కూడా నష్టాల సమయంలో వృత్తిదారులతో నిలబడిన సందర్భాలు చాలా అరుదని వారు విమర్శించారు. మూగజీవాల జియోట్యాగింగ్, సర్వేలు మాత్రమే జరిగాయని, కానీ వాటి ద్వారా వృత్తిదారులకు ఏ రూపంలోనూ ప్రయోజనం చేకూరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తిదారులకు జరిగే అన్యాయాలపై ప్రభుత్వాలు, అధికారులు సీరియస్‌గా స్పందించి, ఒక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి వారికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించాలని యాదవులు డిమాండ్ చేస్తున్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడి పోతున్నాయని, వృత్తి కొనసాగించే పరిస్థితులు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని చెబుతూ,మా వృత్తిని రక్షించండి మా జీవితాలను నిలబెట్టండి, అని యాదవ కులవృత్తిదారులు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కలెక్టర్ దృష్టికి హైస్కూల్ ప్రహరీ గోడ సమస్య

విశాలాంధ్ర - జామి : మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీగోడ సమస్య చివరకు కలెక్టర్ దృష్టికి చేరింది. పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో తమ ఫిర్యాదును కలెక్టర్‌కు అందజేసారు. పాఠశాలలో 549 మంది విద్యార్థులు చదువుతుండగా, 43 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. పాఠశాలకు ప్రహరీగోడ మంజూరుకాగా తూర్పు, ఉత్తర, దక్షిణ దిక్కులలో నిర్మాణం పూర్తి అయిందని, కానీ పడమటినుంచి ఏడాదిగా స్థల వివాదం కారణంగా నిర్మాణం అగిపోయిందన్నారు. దీంతో పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఇటీవల పాఠశాలకు చెందిన 8 సిసి కెమెరాలు తస్కరించబడినవని, అలాగే ఓ టివి అద్దాలను పగుల గొట్టారని తెలిపారు. పగటి సమయంలో సైతం ఆడపిల్లలు టాయిలెట్‌కు వెళ్ళలేక పోతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రహరీ నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు.

రంగ స్థల కళాకారులకు జెడ్పీ చైర్ పర్సన్ చిన్నశ్రీను ప్రశంస

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రంగస్థల రారాజు ఆచంట వెంకట రత్నం నాయుడు దశమ వర్ధంతి సందర్భంగా అచంట ఆర్ట్స్ అకాడమి రావి నాంచారయ్యట్రస్ట్ వారి సంయుక్త నిర్వహణలో దుర్యోధన మయ సభ ఏక పాత్రాభినయ పోటీలు గుంటూరులో నిర్వహించారు . సుమారు 25 మంది ఈపోటీలలో పాల్గొనగా మన విజయనగరంనకు చెందిన మండా రమేష్ పోటీలలో పాల్గొని ప్రథమ విజేతగా నిలిచారు. దీనికి దినవాహి మురళీధర్ దర్శకత్వం, సంగీతం వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్సార్.సీ.పి.జిల్లా అధ్యక్షులుమజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా మేమెంటోను స్వీకరించారు. శ్రీ హర్ష కళానికేతన్ నగరంలో ఈనెల 9న ఆర్.టి.నాయుడు (తవిటి నాయుడు) 86 జయంతి సందర్భంగా వివిధ నాటకాల ప్రదర్శనకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాకారులకు విజయనగరం పుట్టినిల్లు వంటిదని వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కళారంగానికి నగరంలో మంచి గుర్తింపు ఉందని దానిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, నందీ అవార్డ్ గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్, కంది త్రినాద్, కందుల గున్నేశ్వరరావు, జి.వి.రాజు, రెడ్డి తిరుపతిరావు, మండా రమేష్, ఎ.టు. జెడ్ రామారావు మొదలగు కళాకారులు పాల్గొన్నారు.

పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా నేత్ర శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహారాజ స్వయం ప్రతిపత్తి కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం యూనిట్లు 2, 3, 6 ధర్మపురి గాయత్రీ నగర్, బియ్యాల పేట గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరంలో భాగంగా మంగళవారం జాతీయ సేవా పథకం యూనిట్ వలంటీర్లు పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా నేత్ర శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కంటి సమస్య లు ఉన్న గ్రామస్తులు పాల్గొన్నారు. వీరికి పుష్పగిరి యాజమాన్యం ఉచితముగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేస్తామని తెలియజేశారు. తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు, అడ్మినిస్ట్రేటివ్ కన్వీనర్ డి.సన్యాసిరావు గ్రామస్తులతో మాట్లాడి తమకు అవసరమైనటువంటి అన్ని సహాయ సహకారాలు ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా తప్పనిసరిగా అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వాలంటీర్లతో కలిసి కొన్ని మొక్కలు నాటారు. ఈ శిబిరం లో మహారాజ కళాశాల జాతీ సేవ పథకం ప్రోగ్రాం అధికారులు సిహెచ్ చిన్నంనాయుడు, డాక్టర్ పిఎస్ బి.శర్మ, జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, పుష్పగిరి హాస్పిటల్ డాక్టర్లు కే నాగరాజు, ఎం పద్మజ, హెచ్ అశోక్ పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో పైడితల్లి అమ్మవారు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బాలాల యంలో కొలువైన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ మంగళవారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా ప్రత్యేక అలంకరణ చేశారు. పైడితల్లమ్మ వారికి ఉదయాన్నే పంచామృత అభిషేకాన్ని ఆలయ ఈవో కె శిరీష ఆధ్వర్యంలో నిర్వ హించారు. అనంతరం అమ్మవారికి పుష్పాలంకరణ చేశారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఉదయం నుండే చదురు, వనం దేవాలయాల వద్దకు విచ్చేసి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవాలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు ఏడిద వెంకట రమణ, పూజారి బంటుపల్లి వెంకటరావు, ధనుంజయ్ పూజలు నిర్వహించారు. దేవ స్థానంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సూపరింటెంట్ వైవి రమణి, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పట్నాయక్ చర్యలు చేపట్టారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - చీపురుపల్లి : కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చెయ్యాలనే నిర్ణయంకు వ్యతిరేకంగా వైస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉవ్వెత్తున ఉద్యమం లా చీపురుపల్లి మండలంలో "కోటి సంతకాల' కార్యక్రమం రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైస్సార్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం ఈరోజు చీపురుపల్లి మండలంలో గొల్లల ములగాం, గొల్లలపాలెం గ్రామాల్లో పెద్దఎత్తున కొనసాగుతోంది. ఈ కోటిసంతకాల కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ తో కలిసి పాల్గొని మహిళలు, ప్రజల మద్దతు కూడగట్టారు. లిలిచీపురుపల్లి మండలంలో గొల్లల. ములగాం, గొల్లలపాలెం గ్రామాల్లో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వైద్య, విద్యను పేదలకు అందుబాటులో ఉంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఉద్యమం ద్వారా సేకరించిన సంతకాలను గవర్నర్‌కు అందజేయాలని యోచిస్తున్నారు. ఈ ప్రైవేటీకరణ ద్వారా రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు తగ్గి, పేదలకు వైద్య విద్య అందుబాటులో లేకుండా పోతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు . కూటమి ప్రభుత్వం పీపీపీ (ప్రజా-ప్రభుత్వ-ప్రైవేట్) విధానంలో 10 కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని నిర్ణయించిందని, ఈ ప్రైవేటీకరణ పేదల ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య విద్యకు భంగం కలిగిస్తుందని విమర్శించింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల రాష్ట్రం దాదాపు 2,450 ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయిందని పేర్కొంది. రూ.ఐదు వేల కోట్లు ఖర్చు చేస్తే 10 కొత్త కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే నిర్మించవచ్చని, కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్‌లు కరిమజ్జి శ్రీనివాసరావు, గొర్లె శ్రీరాములునాయుడు, గొర్లె వెంకటరమణ, సూర్యనారాయణ, వెంకీ, రాంకీ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : నెల్లూరులో ప్రజానాట్య మండలినాయకుడు, యువకుడు పెంచలయ్యని గంజాయి మూకలు దాడిచేసి హత్య చేసారు. ఎవరైతే పెంచలయ్య హత్య చేశారో వాళ్లందర్నీ శిక్షించాలని పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం జరగాలని ఇటువంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని, రాష్ట్రంలో గంజాయి మాఫియా ను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బలస .శ్రీను డిమాండ్ చేశారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పెంచలయ్యకి నివాళులర్పించి ,అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బలస .శ్రీను మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు వ్యాపారం చేస్తూ దాడులకి పాల్ప డుతున్నారో వారిని అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ గట్టి నిగా వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా పెంచలయ్య హత్యను తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవాని, శ్యామల, విజయ్, పరమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 64 మందికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో ఇటీవల చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 66మందిలో ఇద్దరికి జైలుశిక్ష, 64మందికి రూ.10వేలు జరిమాన విధిస్తూ ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి ఎం. ఎస్. హెచ్. ఆర్. తేజ చక్రవర్తి తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు జిల్లాలో ఆకస్మికంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామన్నారు. పట్టణంలో ఇటీవల విజయనగరం ట్రాఫిక్ సిఐ సిహెచ్. సూరినాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడిపిన 66 మంది పై కేసులు నమోదు చేసారన్నారు. పట్టుబడిన వారిని తదుపరి చర్యల నిమిత్తం ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చగా నిందితుల్లో 64మందికి రూ.10వేలు చొప్పున జరిమాన రూ.6,40,000/-లు, ఒకరికి రెండు రోజులు జైలుశిక్ష, మరొకరికి ఐదు రోజులు జైలుశిక్ష విధించా రని తెలిపారు. వాహనదారులందరూ రహదారి ప్రమాదాల నియంత్రణకు రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లుకు వాహనాలు ఇవ్వొద్దని, వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్సు, లైసెన్సు, వాహన రిజిస్ట్రేషను పత్రాలు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని ప్రజలను కోరారు.

కంపు కొడుతున్న పెదమానాపురం గ్రామం

- చోద్యం చూస్తున్న అధికారులు - చెత్తతో కలుషితం అవుతున్న నీరు

- పేరుకుపోతున్న పారిశుద్ధ్యం - ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : పారిశుధ్యం పేరుకుపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వ్యాధుల కాలం ఎటు నుంచి ఏం ముంచుకొస్తుందని భయాందోళన గురవుతున్నారు. మండలంలోని పెదమానాపురం యాత వీధి వద్ద చెత్త భారీగా పేరుకుపోయింది. చెత్త సేకరించచందుకు పెద్ద ఎత్తున ప్రభుత్వం దృష్టి సారిస్తున్నప్పటికీ కింద స్థాయి అధికారులు మాత్రం నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. చెత్తను సేకరించేందుకు చెత్త సంపద కేంద్రాలను ఉన్నప్పటికీ ఊరు మధ్యలోనే చెత్తను డంపు చేయడంతో ఈగలు ,దోమలు చేరి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.ఊరిలో చెత్త సేకరణకు రిక్షాలు ఉన్నప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామంలో పారిశుధ్యన్ని మెరుగుపరచాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఒకపక్క తుఫాన్ హెచ్చరికలు, మరోపక్క చల్లటి గాలులు బ్యాక్టీరియా పెరిగేందుకు అణువుగా ఉన్న నేపథ్యంలో చెత్త పై దృష్టి సారించకపోతే ప్రజలు మలేరియా, టైఫాయిడ్ ,డెంగ్యూ వంటి విషా జ్వరాలు బారిన ప్రమాదం ఉందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపాలని పెదమానాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

వివరణ : ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా పారిశుధ్య పనులు చేపడుతున్నామని, చెత్తను తొలగిస్తామని, అన్నారు.

ప్రత్యేక సేవ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రత్యేక సేవ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అన్నారు. జాతీయ సేవా పథకం యూనిట్- 1 ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని మంగళవారం బర్మా కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సిహెచ్. కేశవరావు మాట్లాడుతూ ఇటువంటి ప్రత్యేక సేవా శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత సమాజం పట్ల నిస్వార్థంగా చేయాల్సిన సేవ నిబద్ధత వంటి లక్షణాలు అలవాడతాయని తెలియజేశారు మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ చుక్కా శ్రీకాంత్, అంటువ్యాధులపై మరియు సీజనల్ వ్యాధులపై మరియు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పి ఒ భాస్కర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, శ్రీ వాసుదేవరావు, డాక్టర్ శ్రీ లక్ష్మీ, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ సంధ్యారాణి, లక్ష్మణ్, దివ్య, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటర్లు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి అందుతున్న దాతల సహకారం

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామస్తులు విరిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. జామి ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొత్తలి శ్రీను, ఎంపీటీసీ -2 భర్త ఆంజనేయులు సూచనలతో పాఠశాలలో రీడింగ్ జోన్ ఏర్పాటు చేయుట కొరకు 40 వేల రూపాయలతో క్రషర్ బుగ్గిని తెచ్చి లెవెల్ చేయడం జరిగింది. సాయి కృష్ణ క్రషర్ ఓనర్ విశాఖపట్నం వాస్తవ్యులు అల్లు శ్రీమన్నారాయణ పాఠశాలకు ఐదు లోడ్లు కసర బుగ్గిని ఉచితంగా ఏర్పాటు చేయగా, మిగిలిన 25 లోడ్లు, అలాగే జెసిబి తో లెవెల్ చేయుటకు అయ్యే ఖర్చు బాధ్యతను జామి గ్రామానికి చెందిన బండారు చినబాబు కుమార్తె బండారు వేణు మాధురి తీసుకున్నారు. గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్స్ జి శివ, ఎర్నాయుడు, అచ్చం నాయుడు, శ్రీను, ఏ నరేష్, ఏ ఎర్నాయుడు, సతీష్, బుజ్జి పాఠశాలకు కావలసిన కసర బుగ్గిని ఉచితంగా రవాణా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల గ్రామస్తులు చూపించే ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనివని, విద్యార్థులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు బండారు వేణుమాధవికి, శ్రీమన్నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎన్నికల నియమాలపై వివిధ పార్టీ నేతలతో తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - బొబ్బిలి : భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సూచనలు ప్రకారం, ప్రతీ నెల మొదటి/రెండవ వారంలోగా రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించవలసి ఉన్నది. అందులో భాగంగా డిసెంబర్ నెలకు సంబందించి మంగళవారం సహాయ ఎన్నికల నమోదు అధికారి, 14, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు అధ్యక్షతన, తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని జాతీయ/ప్రాంతీయ పార్టీల యొక్క అధ్యక్షులు లేదా వారి ప్రతినిధులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతీ పోలింగ్ కేంద్ర కేంద్రముకు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ నియామకం చేయవలసిన ఆవశ్యకత ఉందని , వివిధ రాజకీయ పార్టీల నేతలు పార్టీలకి తగ్గట్టుగా ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రమునకు ఒక బి.ఎల్.ఏ (బూత్ స్థాయి ఏజెంట్) చెప్పున మొత్తం లిస్టు వివరములతో పోలింగ్ కేంద్రం వారిగా మొత్తం 264 పోలింగ్ కేంద్రంలకు ఒక్కొక్కటి చెప్పున వారు వివరములు మాకు రెండు రోజుల్లో అందించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలుపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు అనగా బిల్డింగ్ పూర్తి శిదిలావస్థలో ఉన్న యెడల అందరు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రకారం సదరు పోలింగ్ కేంద్రాలను అనగా ప్రస్తుత పోలింగ్ కేంద్రముల స్థానంలో అందుబాటులో అక్కడే ఉన్న నూతన ప్రభుత్వ కార్యాలయం/భవనంలోకి మార్చుటకు అవకాశం ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు పై సమీక్ష నిర్వహించారు. స్పెషల్ రివిజన్ 2002 నుండి 2025 వరకు ఓటర్ లిస్టు కంపేరజన్, ఆన్ లైన్ మ్యాపింగ్ బూత్ లెవెల్ యాప్ ద్వారా 100 శాతం పూర్తి చేయుట, తదితర అంశాల పైన సమీక్షించారు.ఈ సమావేశంలో ఎన్నికలు ఉప తహశీల్దార్ బలివాడ గౌరీ శంకర్‌రావుతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బిజెపి, టిడిపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగుల క్రీడా పోటీలు



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక విజ్జి స్టేడియంలో మంగళవారం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జిల్లా పారా ఒలింపిక్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డాక్టర్ ఏ. రామారావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పారా ఓలింపిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కే. దయానంద శర్మ క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులకు అన్నిరంగాలలోనూ అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. వాటిని దివ్యాంగులకు అందేలా చేసే భాద్యత మన అందరిపై ఉందన్నారు. విద్యాపరంగా పాఠశాలలో వారికి అనుకూలమైన రీతిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. వెంకటేశ్వరరావు, దయానంద శర్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం కీడల్లో ప్రతిభ సాధించినవారికి నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు, అలాగే నగదు ప్రోత్సహకాలు కూడా అందిస్తుందన్నారు. అనంతరం జిల్లా స్కూల్ ఫెడరేషన్ కార్యదర్శి గోపాల్, సహితవిద్య సమన్వయకర్త సూర్యారావుల పర్యవేక్షణలో దివ్యాంగ విద్యార్థులకు వివిధ విభాగాలలో వరుసగా 100, 200, 400 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్, జావీలింత్రో పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేతలకు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహా సమన్వయకర్త ఎం భారతి, పలువురు వ్యాయమ ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, పలువురు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం శక్తీ యాప్

మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ.నరసింహమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ అదేశాలతో విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ. నరసింహమూర్తి పట్టణంలో గల మహారాజా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, శక్తీ యాప్, డిజిటల్ అరెస్ట్, పోక్సో చట్టం, మహిళా భద్రత, రహదారి భద్రత, గంజాయి, మాదకద్రవ్యాలు వలన కలిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసుశాఖ చాలా చర్యలు చేపడుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా శక్తి యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్స్ లో తప్పనిసరిగా శక్తి యాప్ను డౌన్లోడు చేసుకోవా లన్నారు. ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినపుడు మొబైల్ ఫోనులోని శక్తి యాప్ ఎస్.ఓ.ఎస్. బటన్ క్లిక్ చేస్తే, దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బంది క్షణాల్లో మీ వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. చాలామంది విద్యార్థులు 18సం.లు నిండకుండానే లైంగిక నేరాల్లో చిక్కుకోవడం వలన వారిపై పోక్సో కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయితే విద్యార్థి జీవితం నాశనం కావడంతోపాటు, జైలుశిక్ష విధించబడుతుందన్నారు. సైబరు నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వలన సోషల్ మీడియాలో ప్రచారమయ్యే విషయాలు నిజమని భావించి, డబ్బులను పోగొట్టుకున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసే కాల్సుకు స్పందించవద్దని, వారు పంపే లింకులపై క్లిక్ చేయవద్దని, ఇతరులతో ఒటిపి నంబర్లును షేర్ చెయ్యవద్దన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మీ పేరుతో కొరియర్ వచ్చిందని, ఆ ప్యాకెట్లో నిషేధిత డ్రగ్స్ దొరికాయని, విచారణకు హాజరుకావాలని, డిజిటల్ అరెస్టు చేసామని బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులనుదోచుకుంటున్నారన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించా లన్నారు. విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టుకొని, చదువుకోవాలని ఇతరులపట్ల ఆకర్షితులు కావద్దని, వారు చెప్పే మాయమాటలు నమ్మి, జీవితాలను నాశనం చేసు కోవద్దన్నారు. విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి గురించిన సమాచారం ఏదైనా తెలిస్తే డయల్ 100/112 కు లేదా 1972 కు గాని వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ శిరీష, శక్తి బృందం కానిస్టేబుళ్ళు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ పథకం దరఖాస్తులను పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం : భవనాలు, లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని ప్రణాళిక అధికారులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. మంగళవారం ఉదయం కార్యాలయంలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భవన మరియు లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకాలు సద్వినియోగం అయ్యేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ లకు సూచించారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని క్రమబద్ధీకరణ దరఖాస్తులు పెరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉన్న అనుమతులకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని గమనించాలన్నారు. లేని పక్షంలో అనుమతులకు అతిక్రమించి జరిగిన నిర్మాణాలను తొలగించాలని ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రామణమూర్తి, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.